సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
గురువారం, జూన్ 13, 2024
డిజిటల్



- 'బడి బాట' ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న దామోదర రాజనరసింహ
- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

### ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా
# ప్రభుత్వ పాఠశాలలు

తెలంగాణ ప్రభ, (రాయికోడ్) : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు ఉన్నా చాలా మంది ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. బుధవారం రాయికోడ్‌లో జరిగిన "బడి బాట" ఆవిష్కరణ కార్యక్రమంలో దామోదర రాజనరసింహ మాట్లాడుతూ గ్రామాల నుంచి పాఠశాల బస్సుల్లో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లాలని చాలా మంది కలలు కంటున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. అయితే, ఇది చిన్న నిజం. మంచి విద్య, వైద్య సదుపాయాలను ఉచితంగా అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని చెప్పిన ఆరోగ్య మంత్రి, ఈ లక్ష్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను తమ పాఠశాలగా భావించాలని కోరారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలో చేరేలా చూడాలని ఉపాధ్యాయులను దామోదర రాజనరసింహ కోరారు. బడి వయస్సు పిల్లలను పనికి పంపవద్దని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజనంతో పాటు యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని మంత్రి తెలిపారు.

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్ : 99854 44342



# బడిబాట షురూ
## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీ

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నెహ్రూ నగర్, గీతా నగర్ పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాలకు జడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి, డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ రమేష్ కుమార్ హాజరై విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలు బుధవారం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమాల్లో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ రుక్మిణి, పాఠశాలల హెచ్‌ఎంలు  భాగ్య రేఖ, శారద, సెక్టోరియల్ ఆఫీసర్ సతీష్ కుమార్, మండల విద్యాధికారి దూస రఘుపతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు  తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్లలో రెస్టారెంట్లపై మున్సిపల్ సిబ్బంది తనిఖీలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు పట్టణంలో గల రెస్టారెంట్లు,స్వీట్ హోమ్ లు, బేకరీలు, హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించి పరిశుభ్రత పాటించని, మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే యజమానులకు జరిమానాలు విధించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ పట్టణంలోని స్వీట్ హోమ్ లు, బేకరీలు, హోటల్లు, రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు రాబోయే వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని అంటూ వ్యాధులు ప్రబలకుండా, పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలని,మరియు సరైన నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి భారీ మొత్తంలో జరిమానాలు విధించడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## తైబజార్ నిలిపివేయాలి

**తెలంగాణ ప్రభ, (కోరుట్ల) :** నేషనల్ హాకర్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్షుడు షహీద్ మొహమ్మద్ షేక్ డిమాండ్. జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ పరిధిలో టై బజార్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బుధవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎక్కడ లేని విధంగా కోరుట్ల మున్సిపల్ అధికారులు తైబజార్ టెండరు నిర్వహిస్తూ, చిరు వ్యాపారుల పొట్ట కొడుతున్నారని వారు ఆరోపించారు. గత ఏప్రిల్ మాసంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినప్పటికీ కోర్టు తీర్పు రాకముందే వసూళ్లకు దిగడం బాధాకరమన్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని కోర్టు తీర్పు వచ్చేవరకు వసూలు నిలిపివేసి చిరు వ్యాపారులకు ఆదుకోవాలని వారు కోరారు. ఎవరైనా ఒత్తిడి చేస్తే ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని వారు అన్నారు ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు అబ్దుల్ ముసవ్విర్, మారు హనుమక్క, బాలక్క, అందే లక్ష్మి, మల్లవ్వ, అలువాల లక్ష్మి, గంగాధర్, ముజిబ్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల బంగారు భవితకు పునాది వేద్దాం

- బాల కార్మిక నిర్మూలనే అందరి లక్ష్యం కావాలి
- పని వద్దు చదువే ముద్దు
- హెల్పింగ్ హార్ట్స్ బాల కార్మిక నిరోధక క్యాంపులో సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైస్వాల్ పిలుపు



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** ప్రపంచ బాల కార్మిక నిరోధక దినోత్సవం బుధవారం సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థ, అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్ ఆధ్వర్యంలో స్థానిక సిరిసిల్ల లోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల కార్మికుల నిర్మూలన మరియు బాలల హక్కుల పట్ల అవగాహన ప్రజల్లో కల్పించేందుకు సంతకాల సేకరణ (సిగ్నేచర్ క్యాంపు) ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి జస్టిస్ రాధికా జైస్వాల్ , జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ కమటం అంజయ్య హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బాల కార్మిక వ్యవస్థ నిర్మూల కోసం ప్రపంచ కార్మిక సంస్థ (ఐ. ఎల్. ఓ.) ప్రతి సంవత్సరం ఒక స్పష్టమైన థీమ్ తో ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా స్వచ్ఛంద సంస్థలను, ప్రభుత్వ శాఖలను కోరుతుందని అన్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రపంచ వ్యాప్తంగా తీసుకున్న నిర్ణయం మేరకు లెట్స్ ఆక్ట్ ఆన్ అవర్ కమిట్మెంట్స్ అగైనెస్ట్ చైల్డ్ లేబర్ అనే నినాదంతో ముందుకు వెళుతున్నట్లు వివరించారు. సమాజంలో విస్తృత అవగాహనకు, బాల కార్మిక నిర్మూలన కోసం ప్రజల్లో సంకల్పం పెంచేందుకు మరియు స్వచ్ఛందంగా తాము బాధ్యతను తీసుకునేందుకు ఇలాంటి సిగ్నేచర్ క్యాంపులు దోహద పడతాయని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడుతు మహిళలు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ ద్వారా చైల్డ్ లేబర్ నివారణ కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు. బడి మాని పనిలో ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి బడిలో చేర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. బాల కార్మిక నిర్మూలనకు అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థలతో కలసి పని చేస్తున్నట్లు వివరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బాలల హక్కుల పట్ల నిరంతరం చైతన్యాన్ని హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ కల్పిస్తుండడం అభినందనీయం అని అన్నారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్మన్ కమటం అంజయ్య, హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల తిరుమల, సైకాలజిస్ట్ పున్నంచందర్, హెడ్మాస్టర్ మోతీలాల్, చింతోజు భాస్కర్, బార్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, అడ్వకేట్ అడేపు వేణు, రోజా, ఓడ్నాల శ్రీనివాస్, వేముల మార్కెండేయులు, గుండెల్లి శ్రీనివాస్, ఆంకారపు జ్ఞానోభ, పాకాల శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ, వెంకట్, లక్ష్మణ్, పరమేశ్వర్, విజయలక్ష్మి, సుష్మా, నిషాద్ పాల్గొన్నారు.





# యూనిఫామ్, నోట్‌బుక్స్ పంపిణీ

### విద్యార్థులకు అందజేసిన కౌన్సిలర్ ఆకునూరి విజయనిర్మల

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** సిరిసిల్ల పట్టణం 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఆకునూరి విజయ నిర్మల-బలరాజు అంబేద్కర్ నగర్ లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, నోట్ బుక్స్, పాఠ పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ఆకునూరి కవిత, ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి అంజయ్య,. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## షాపూర్ నగర్ పాదచారుల వంతెన వెంటనే ప్రారంభించాలి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** షాపూర్‌నగర్‌లో పాదాచారుల బ్రిడ్జి నిర్మాణం పూర్తయి చాలా రోజులు గడుస్తున్న ప్రారంభానికి నోచుకోవడం లేదని బీజేపీ నాయకులు కేశవ్‌యాదవ్ అన్నారు. ఇప్పటికైనా ఈ బ్రిడ్జిని పాలచారులకు అందుబాటులోకి తీసుకురావాలని సర్కిల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇకనైనా అధికారులు స్పందించి బ్రిడ్జిని ప్రారంభించాలని లేకపోతే బిజెపి ఆధ్వర్యంలోని ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల అధ్యక్షులు బలరాం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రంగంపేట, అసెంబ్లి కన్వీనర్ సాయి జేవంత్, జాయింట్ కన్వీనర్ చంద్రశేఖర్, నిజాంపేట్ కన్వీనర్ సురేష్, కో కన్వీనర్ నాగరాజు, గుట్ట కన్వీనర్ రాము, చింతల్ కన్వీనర్ ప్రశాంత్, జూల సందీప్ పాల్గొన్నారు.

# రసాభాసగా సర్వసభ్య సమావేశం

- సమస్యలపై అధికారులను ప్రశ్నించిన సభ్యులు
- కాంగ్రెస్ లో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్ళడం లేదని అధికారులపై మండిపాటు




**తెలంగాణప్రభ, (తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పడిగల మానస అధ్యక్షతన నిర్వహించిన చివరి మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. గ్రామాల్లోని పలు సమస్యలపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. సమస్యలను చెప్పుకోవడం తప్ప అధికారులు సమస్యలను పరిష్కరించడం లేదని మండిపడ్డారు. చిన్న లింగాపూర్ ఎంపీటీసీ బైరినేని రాము మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదని ఆగ్రహించారు. చిన్న లింగాపూర్ కు బస్సుల సంఖ్య పెంచాలని ఆర్టీసీ డిపో అధికారిని ప్రశ్నించగా డిపోకు వచ్చే అర్జీ పెట్టుకోవాలని చెప్పడంతో, అలాంటపుడు మీరు ఎందుకు సమావేశానికి వచ్చారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు గ్రామాల్లోని సమస్యలపై ప్రశ్నించగా సంబంధిత అధికారులు సమాధానం ఇచ్చారు. మండల అభివృద్ధికి హాలో అంశాలపై చర్చించారు.అనంతరం ఎంపీపీ పడిగల మానస మాట్లాడుతూ... గత ఐదు ఏళ్లుగా మండల ఎంపీపీగా మండల అభివృద్ధికి ఎన్నో సేవలు చేశానని, ప్రజాసేవలో భాగస్వామినైనందుకు సంతోషంగా ఉందన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. ఇలాంటి అవకాశం కల్పించిన మండల ప్రజలందరికీ కృతజ్ఞతలు ప్రజా ఆశీర్వాదం ఉంటే రాజకీయాల్లో కొనసాగుతానన్నారు. ఐదేళ్ల కాలంలో సహకరించిన ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ఎంపీడీవో జోగం రాజు, పాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



## ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

### పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** వర్షాకాలంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఇంటి ముందున్న ఇంకుడు గుంతలు మరమ్మతులు చేస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు సుమారు 125 గజాల స్థలంలో ఇంకుడు గుంత ఉంటేనే బోరు, బిల్డింగ్ నిర్మాణానికి, నల్ల కలెక్షన్ కు, పర్మిషన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ఈశ్వరయ్య సదానందం పాల్గొన్నారు.



## సిరిసిల్ల అర్బన్ బ్యాంకు పాలకవర్గానికి సన్మానం

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన అర్బన్ బ్యాంకు పాలకవర్గ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,ఎమ్మెల్యే కేటీఆర్ సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు హైద్రాబాద్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి తో పాటు డైరెక్టర్లను శాలువా కప్పి సన్మానించారు. పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. బ్యాంకు అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టనాధ్యక్షుడు జిందం చక్రపాణి, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, గుండ్లపల్లి పూర్ణచందర్, మ్యాన రవి, వొజ్జెల అగ్గిరాములు ఉన్నారు.







## విద్యార్థులకు దుస్తులు, నోట్‌బుక్స్ పంపిణీ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ హరిజనవాడ, పాఠశాలలో, పోతాం గల్ మండలంలోని హైస్కూల్లోని ఎంపీసీఎస్ పాఠశాలలో ఏకరూప దుస్తులను, పాఠ్యపుస్తకాలను ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్ పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పాఠశాల ప్రా రంభం నాడే దుస్తులను, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎంపీపీ సునీత మాట్లా డుతూ... రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంతో పాఠశాల ప్రారంభం నాడే ఏక రూప దుస్తులను, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం పట్ల విద్యార్థి, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్,డిసిసి ఉపాధ్యక్షులు గంగాధర్ దేశాయ్, ఎంపీటీసీ కేశ వీరేశం అధికారులు... పోతాంగల్ ఎమ్మార్వో మల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, హై స్కూల్ హెచ్ఎం. శ్రీనివాసరావు, ఐకెపి ఎపిఎం బస్వంతరావు, ఎంపీఓ మారుతి, సిసి విట్టల్,ఆర్ఐ.సయ్యద్, ఈవో చంద్రకాంత్, సిఆర్పిఎస్ రాజేష్, రమేష్,ఈర్వంత్ రావు, కమ్మరి గాయత్రి, కన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.



### తంగళ్లపల్లిలో..

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నోటుబుక్కులు, పెన్నులు, యూనిఫామ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బండి దేవదాస్, మాజీ సర్పంచ్ గనప శివజ్యోతి, ప్రధానోపాధ్యాయురాలు ఆరాధన పాల్గొన్నారు.



# నంబూద్రిపాద్ కేరళ మొదటి కమ్యూనిస్టు ముఖ్యమంత్రి

## నేడు శంకరన్ నంబూద్రిపాద్ జయంతి



పేదల బాధ్యత భుజానమోసిన వీరుడు, కేరళ భూమిపై కమ్యూనిజం జ్యోతిని వెలిగించిన నాయకుడు, భూ సంస్కరణలతో భూమిని పేదలకు పంచి, విద్యను ఉచితంగా అందించి జ్ఞానాన్ని పెంచి, ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తెచ్చి, కేరళ ను స్వర్గధామంలా మార్చిన మహనీయుడు. సామాజిక న్యాయం కోసం పోరాడి, వెనుకబడిన వర్గాలకు ఊతం ఇచ్చి సామాజిక స్థాపనకు కృషి చేసిన ధీరుడు నంబూద్రిపాద్. కేరళలో కమ్యూనిజం జెండా ఎగరవేసి, కులమతాలకు అతీతంగా సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన నిజమైన నాయకుడు.ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ 1909 జూన్ 13న కేరళలోని ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు.చిన్న వయస్సులోనే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1932లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరారు. 1934 నుంచి 1940 వరకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సామ్యవాద పక్ష నాయకుడిగా నియమితులయ్యారు. 1938లో కేరళ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. అదే పార్టీ నుంచి 1939లో మద్రాస్ విధాన సభకుఎన్నికయ్యారు.1942లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు అరెస్టయ్యారు. 1957లో కేరళ శాసనసభకు ఎన్నికయ్యారు. 1959 వరకు కేరళ కి ముఖ్యమంత్రిగా నియమించబడి భారత రాజ్యాంగం 356 అధికరణ ద్వారా రాష్ట్రపతి పరిపాలన విధించడంతో పదవి విచితుడయ్యాడు. ఆ తర్వాత 1964 కేరళ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు.1967లో ఏర్పాటైన మొదటి కమ్యూనిస్టు ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా పని చేశారు. 1964లో కమ్యూనిస్టు పార్టీలో చీలికలు ఏర్పడినప్పుడు సిపిఎం పార్టీ వైపు తన మద్దతును 1977 నుంచి 1992 వరకు సిపిఎం ప్రధాన కార్యదర్శిగా తన బాధ్యతలను చేపట్టాడు. 1960 నుండి 1964 వరకు మరియు 1970 నుంచి 1977 వరకు కేరళలో ప్రతిపక్ష నాయకుడిగా తనదైన శైలిలో ప్రజల తరఫున పోరాటం చేశారు.నంబూద్రిపాద్ ముఖ్యమంత్రిగా పేదల సంక్షేమం, భూసంస్కరణలు, విద్య మరియు ఆరోగ్యం వంటి రంగాలలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టారు. కేరళలో భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేయడానికి భూసంస్కరణల చట్టాన్ని అమలు చేశారు. రాష్ట్రంలో విద్య మరియు ఆరోగ్య సౌకర్యాలను మెరుగుపరచడానికి కృషి చేశారు. అతని పాలనలో కేరళం భారతదేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఒకటిగా నిలిచింది.

నంబూద్రిపాద్ భారతదేశంలో మొదటి కమ్యూనిస్టు ముఖ్యమంత్రి.అతను తన నిరాడంబర జీవనశైలి, నిబద్ధత మరియు ప్రజల పట్ల సేవా భావంతో ప్రసిద్ధి చెందాడు.నేటికీ కేరళలో ఒక గొప్ప నాయకుడిగా గుర్తుంచుకోబడుతున్నారు. ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ కేరళ మొదటి కమ్యూనిస్టు ముఖ్యమంత్రిచిన్నతనంలోనే రాజకీయాలపైఆసక్తికలిగి,భారతస్వాతంత్ర్యఉద్యమంలోచురుకుగాపాల్గొన్నారు.కమ్యూనిస్టు పార్టీలో చేరి, పార్టీ నాయకుడిగా ఎదిగారు.నంబూద్రిపాద్ ఒక దార్శనిక రాజకీయ నాయకుడు, ఆయన సామాజిక న్యాయం, పేదల సంక్షేమం పట్ల అంకితభావం కలిగిన వ్యక్తి. ఆయన భారత కమ్యూనిస్టు పార్టీలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచారు. కేరళ రాజకీయాలపై శాశ్వత ముద్ర వేశారు.


పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
+91 99121 97694




---

### రంగారెడ్డి జిల్లాలో

# 46 బస్సులు సీజ్



**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** పాఠశాలలు పునఃప్రారంభమవడంతో స్కూళ్లు, కాలేజీల బస్సులను ఆర్టీవో అధికారులు తనిఖీ చేశారు. బుధవారం రవాణా శాఖ అధికారులు బృందాలు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపట్టి, నిబంధనలు పాటించని పాఠశాల బస్సులను సీజ్ చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఫిట్‌నెస్‌లేని, పన్నులు చెల్లించని 46 బస్సులను సీజ్ చేసి, కేసులు నమోదు చేసినట్టు జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. లంగర్‌హౌజ్‌లో నిబంధనలు పాటించని పాఠశాల బస్సును సీజ్ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగియడంతో డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. పాఠశాల బస్సుల్లో ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, ఫైర్ సేఫ్టీకిట్, ఫస్ట్‌ఎయిడ్ కిట్లను అధికారులు తనిఖీ చేశారు.